# మల్టీలిలా కనుగొన్న విషయాలు

మల్టీలింగ్వలిజం మరియు మల్టీలిటరసీ (మల్టీలిలా) ప్రాజెక్ట్ నాలుగు సంవత్సరాల పరిశోధన అధ్యయనం (2016 –2020). వారి ఇంటి భాషలతో సమానంగా లేని భాష యొక్క మాధ్యమం ద్వారా నేర్చుకునే పిల్లలు వారి ఇంటి మరియు పాఠశాల భాషలు ఒకేలా ఉన్న పిల్లల కంటే వివిధ స్థాయిల అభ్యాస ఫలితాలను కలిగి ఉన్నారో లేదో గుర్తించడం దీని లక్ష్యం. ఢిల్లీ,పాట్నా మరియు హైదరాబాద్ లో నాలుగు మరియు ఐదవ తరగతి లో చదువుతున్న పిల్లల డేటా సేకరించబడింది.

వారి అక్షరాస్యత, సంఖ్యా మరియు అభిజ్ఞా నైపుణ్యాల(కాగ్నిటివ్ స్కిల్స్)పై మొత్తం 2500 మంది పిల్లలను అంచనా చేసారు. బోధనా పద్ధతులను అన్వేషించడానికి,ఇంగ్లీష్ మరియు గణిత పాఠాల సమయంలో భాషలు ఎలా ఉపయోగించబడుతున్నాయో తెలుసుకోవడానికి వారి పాఠశాలల్లో తరగతి గది పరిశీలనలు కూడా జరిగాయి.

డేటా నుంచి మనకు క్రింది విషయాలు తెలుస్తున్నాయి .

- ఇంట్లో పిల్లలు మాట్లాడే భాషలు ఏవైనా పాఠశాల్లో ఉపయోగిస్తునపుడు,వారి పాఠశాల మరియు అభిజ్ఞా నైపుణ్యాల(కాగ్నిటివ్ స్కిల్స్)పై ప్రభావం చూపుతుంది అని తెలుస్తుంది.

- పేదరికం, ఇంట్లో సరైన అవగాహనా లేకపోవడం మరియు వలసలు అభిజ్ఞా నైపుణ్యాల(కాగ్నిటివ్ స్కిల్స్)పై ప్రభావం చూపడంలేదు. ఢిల్లీలోని మురికివాడలలో ఉన్న పిల్లలకి మరియు మురికివాడలలో లేని పిల్లలకి ఏమి వేత్యాసం లేదు,కొన్ని సందర్భాలలో మురికివాడలలో ఉన్న పిల్లలు బాగా ప్రదర్శిస్తున్నారు. హైదరాబాద్ పిల్లలో పై వెత్యాసం ప్రముఖముగా కనిపించడంలేదు. పాట్నాలో, హిందీ అక్షరాస్యత నైపుణ్యాలలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు మరియు పట్టణ ప్రాంతాల్లోని పిల్లలకు మధ్య తేడాలు లేవు, కాని పట్టణ పిల్లలు మెరుగ్గా రాణించడంతో అశాబ్దిక ఐక్యూలో తేడాలు ఉన్నాయి.

- హైదరాబాద్ పిల్లలు అభిజ్ఞా నైపుణ్యాల(కాగ్నిటివ్ స్కిల్స్) అంశాలకు మరియు అనేక భాషలను తెలుసుకోవడం మరియు ఉపయోగించడం మధ్య ఆశాజనక సంబంధాన్ని చూపించారు.

- మూడు ప్రాంతాలలోని ఉపాధ్యాయులు అభ్యాసానికి మద్దతుగా అనధికారిక వ్యూహంగా బహుళ భాషలను ఉపయోగించారు. ఆంగ్ల మాధ్యమం మరియు ప్రాంతీయ-భాషా మాధ్యమ పాఠశాలలలో అధికార బోధనా భాష కన్నా భాషల కలబోత ఎక్కువ వాడకంలోవుంది.

- గమనించిన పాఠాలలో ఎక్కువ భాగం ప్రధానంగా ఉపాధ్యాయ-కేంద్రీకృత అభ్యాసం కలిగి ఉంది, ఇది పిల్లలను వారి అవగాహన మరియు నైపుణ్యాలను అర్ధవంతమైన రీతిలోప్రదర్శించడానికి ఉపయుక్తంగాలేవు.

# మల్టీలిలా సిఫార్సులు

- పిల్లల ఇంటి భాష (లు) తరగతి లో ఉపయోగించడం వల్ల వారి అభ్యాసం మరియు సామాజిక విలువల అభివృద్ధిని మెరుగుపరుస్తుంది.
- భారతదేశంలోని అన్ని పాఠశాలల్లో బహుభాషా అభ్యాసకులు ఉన్నారు. వివిధ విషయాలను విద్యార్థులకు నేర్పడానికి మరియు క్రొత్త భాష (లు) నేర్చుకోవడానికి వారికి మద్దత్తు ఇవ్వడానికి బహుభాషా విధానాలను ఎలా ఉపయోగించాలో ఉపాధ్యాయులకు శిక్షణ అవసరం.
- గణితం మరియు ఇతర విధ్యా అంశాలను వివరించడానికి , అర్థం చేసుకోవడానికి మరియు నేర్చుకోవడానికి రోజువారీ భాష ఎంతో ఉపయోగపడుతుంది.
- పిల్లలువారి అవగాహనలను తెలియజేయడానికి వారి ఇష్టమైన లేదా బలమైన భాషాలో తెలిపేలాగా ప్రోత్సహించాలి, అందువల్ల పేర్కొన్న బోధనా మాధ్యమంలో నైపుణ్యం సరిగా లేకపోయినా భావనలను నేర్చుకోవటానికి ఆటంకం కలగదు.
- వ్యవస్థలు వెనుకబడిన సందర్భాల నుండి పిల్లలు అభివృద్ధి చెందుతున్న స్థితిస్థాపకతను పాఠశాల వ్యవస్థలు గుర్తించాలి. పట్టణ మరియు గ్రామీణ పేదల బలాలకుతగ్గట్టుగా తరగతి గది అభ్యాసాలను నిర్మించడం చాలా ముఖ్యం - వారి నిర్దిష్ట అభిజ్ఞా (ఉదా. బహుభాషా మరియు అనువర్తిత గణిత జ్ఞానం) మరియు మెటాకాగ్నిటివ్ (ఈ జ్ఞానం యొక్క అవగాహన) నైపుణ్యాలతో సహా.బలాలకుతగ్గట్టుగా.
- తరగతిలో వాడే భాష గురించి నిర్ణయాలు, నేర్చుకోవడానికి ప్రోత్సహించే తరగతి గది అభ్యాసాలనుంచి వేరు చేయలేము- తగిన భాషా వినియోగం మరియు సమర్థవంతమైన బోధనా వ్యూహాలు రెండూ సమానంగా ముఖ్యమైనవి.
- ఉపాధ్యాయులు బహుళ భాషలలో కథ చెప్పే పద్ధతులను ఉపయోగించవచ్చు. ఇది అభ్యాసకుల బహుభాషాతత్వంవలన నిశ్చితమైన భావనలను మరియు సామాజిక జ్ఞానం యొక్క లోతైన స్థాయిని అభివృద్ధి చేస్తుంది. ఇది పిల్లలను విద్యా ప్రయోజనాల కోసం నైపుణ్యం కలిగిన బహుభాషా వినియోగదారులుగా ఉండటానికి సహాయపడుతుంది, జ్ఞానాన్ని ఉత్పత్తి చేస్తుంది మరియు ఆలోచనల అనువర్తనాన్ని ప్రారంభిస్తుంది.

మల్టీలిలా University of Cambridge నేతృత్వంలో, University of Reading, UK, Jawaharlal Nehru University, Delhi, The English and Foreign Languages University, Hyderabad, the British Council and the National Institute of Mental Health and NeuroSciences, Bangalore ఈ విశ్వవిద్యాలయాల , సంస్థల భాగస్వామ్యంతో నిర్వహించింది. ఈ ప్రాజెక్టుకు ESRC (Economic and Social Research Council) మరియు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఛాలెంజెస్ కింద UK లోని DfID నిధులు సమకూరుస్తుంది. ప్రాజెక్ట్ గురించి మరింత సమాచారం కోసం https://www.mam.mml.cam.ac.uk/ చూడండి.

UNIVERSITY OF CAMBRIDGE · BRITISH COUNCIL · University of Reading · ESRC ECONOMIC & SOCIAL RESEARCH COUNCIL · UKaid · EFL University · JNU